S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 40 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 18 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


# 46 మంది సజీవ దహనం

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం



డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
మంటలు చెలరేగడంతో మృత్యువాత
బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
మక్కాకు వెళుతుండగా ప్రమాదం

2

సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.



## సౌదీ రోడ్డు ప్రమాదం

ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

### దుర్ఘటనపై కేంద్రం ప్రత్యేక దృష్టి

- కేంద్రం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు
- మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి

2

# డిసెంబర్ రెండో వారంలో స్థానిక ఎన్నికలు

## ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్

కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ ▪ ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో ప్రచారం

> తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని తీర్మానించిన కేబినెట్.. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై డిస్కషన్ నడిచినట్లు సమాచారం.

**హైదరాబాద్, నవంబర్ 17:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపా లన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 5లక్షల పరిహా రం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అ జారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణ యించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని స్పష్టం చేసింది.

మిగతా 2 లో

### సౌదీ ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
అక్కడే అంత్యక్రియలు

### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

సౌదీ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పన పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది.

2





బంగ్లా మాజీ ప్రధాని

## హసీనాకు ఉరిశిక్ష

అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
ఢాకా ట్రిబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

.. వివరాలు 4లో



## ఐబొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సజ్జన్నార్
- కమిషనర్‌ను కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

.. వివరాలు 3లో



## ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

ఇది కేవలం ట్రైలర్ మాత్రమే
పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు
చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది

.. వివరాలు 4లో



పోలీసులకు సవాల్

## విసిరే స్థాయికి పైరసీ ముఠాలు

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఆపరేషన్ సక్సెస్
అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి :** పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం, హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ చేపట్టిన ఆపరేషన్

మిగతా 5 లో

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్
ఎన్ఐఏ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు



2



## పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభం

5

సింగరేణి ఉద్యోగుల కోసం


## పోరాటం

- డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
- డిసెంబర్ 13న సింగరేణి కార్యాలయ ముట్టడి
- ఖమ్మం జాగృతి బాటలో కవిత

3



# అన్నదాత సుఖీభవ



### 19న రైతుల ఖాతాల్లోకి రెండో విడత నిధులు

- 46 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 3,135 కోట్లు
- ప్రతి రైతు కుటుంబానికి రూ.7 వేలు
- కమలాపురంలో సీఎం చంద్రబాబు శ్రీకారం
- వ్యవసాయరంగంపై ప్రభుత్వ ఆలోచనల వివరణకు సన్నాహాలు

### కమలాపురంలో అన్నదాత సుఖీభవ

అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు

5



# డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

# ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

**అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం**

**అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు • తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ. 5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

# పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

**స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం**

**నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# 46మంది సజీవదహనం

**సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం**

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతలంతా హైదరాబాద్ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం



**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.



# ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, నవంబర్17:** సౌదీలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మదీనాలో జరిగిన ప్రమాదంలో భారతీయులు మరణించడం తనకు చాలా బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని మోడీ ప్రార్థించారు. రియాద్ లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధ్యమైనంత సహాయం అందిస్తున్నాయని తెలిపారు. భారత అధికారులు సౌదీ అరేబియా అధికారులతో సన్నిహితంగా ఉన్నారని పేర్కొన్నారు.

# దుర్ఘటనపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి**



**హైదరాబాద్, నవంబర్17:** సౌదీ ప్రమాదంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విదేశాంగ శాఖ అధికారులు, హెూంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతోనూ మాట్లాడారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని సౌదీలోని భారత దౌత్యవేత్తలు తక్షణ సహాయక చర్యలు తీసుకుంటున్నారని బండి తెలిపారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 24ఐ7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 8002440003 (టోల్ ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301 పేరిట హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేశామని, సహాయక సహకారాల కోసం ఆయా నెంబర్లకు ఫోన్ చేస్తే తగిన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సౌదీ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తామని, బాధితులకు సహాయర్థం పైన పేర్కొన్న టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. భవిష్యత్తులో యాత్రికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



# సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

**వెంటనే వివరాలు సేకరించాలని సీఎస్‌కు ఆదేశం**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 17:** సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# బీహార్‌లో బీజేపీ ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
- టీపీసీసీ చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం




**హైదరాబాద్, నవంబర్ 17:** బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్‌లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘాట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులులు అర్పించింది.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సీసీఐ తీరుపై మండిపడ్డ బిఆర్‌ఎస్ నేతలు
- కేంద్ర, రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కేటీఆర్ విమర్శలు





**వరంగల్, నవంబర్ 17:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

# ఐబొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

**రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు**

**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ**

**పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి**

**3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సజ్జన్నార్**

**కమిషనర్‌ను కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు**



**హైదరాబాద్, నవంబర్ 17:** పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు చేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# బీజేపీ గెలిస్తే ఈవీఎంల ట్యాంపర్

**మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా**

**జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు**

**కాంగ్రెస్‌పై ఈటల రాజేందర్ విమర్శలు**



**హైదరాబాద్, నవంబర్ 17:** ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా.. అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా కేసీఆర్ వచ్చి దళితబంధు ప్రకటించినా గెలవలేకపోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే.. 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టీ మరీ గెలిచారు. కేసీఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. బీహార్లో మాకు ఇన్ని సీట్లు వచ్చాయి అంటే అందరి మద్దతు ఉంది. ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి. మా సర్ సంగ్ చాలక్ ఒక గొప్ప మాట చెప్పారు.. ఒక జాతిని విస్మరించి దేశాన్ని నిర్మాణం చేయలేమని చెప్పారు. మోడీ గారు ప్రధాని కాగానే ఒక మెసేజ్ ఇచ్చారు. ప్రజలకు ఇప్పటి వరకు ఏం చేసావు, ఇక ముందు ఏం చేస్తావు అని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి' అని ఎంపీ ఈటల చెప్పారు.

# అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

**హైకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు**

**హైదరాబాద్, నవంబర్ 17:** భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు. ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

**డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి**

**డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి • ఖమ్మం జాగృతి బాటలో కవిత**

**ఖమ్మం, నవంబర్ 17:** డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుల బంగారం బిస్కెట్ల పట్టివేత

**ఇస్త్రీ పెట్టెలో దాచి తెస్తుండగా గుర్తించిన అధికారులు**



**హైదరాబాద్,నవంబర్ 17:** విమానాశ్రయంలో ఓ ప్రయాణీకుడిని అనుమానించి తనిఖీ చేయగా బంగారం బిస్కట్లు బయటపడ్డాయి. బయటకు వస్తున్న అతడిపై అనుమానం వచ్చిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అతడి లగేజీ చెక్ చేశారు.. ఎమి దొరకలేదు.. మళ్లీ అనుమానంతో మరో సారి గట్టిగానే తనిఖీలు చేపట్టారు.. దీంతో అసలు విషయం బయటపడింది. ఇస్త్రీ పెట్టెలో లక్షల విలువైన బంగారాన్ని చూసిన ఎయిర్ పోర్ట్ అధికారులు నోరు వెళ్లబెట్టారు. ఇస్త్రీ పెట్టెలో ఏకంగా రూ.1.55 కోట్ల విలువైన బంగారం దాచడంతో ..అక్కడున్న వాళ్లంతా అవాక్కయ్యారు. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగింది. వైఎస్‌ఆర్ కడప జిల్లా పొద్దుటూర్‌కు చెందిన ఓ వ్యాపారి ఇటీవల షార్జాకు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. అయితే అతడు షార్జా నుంచి 1200 గ్రాముల బరువున్న 11 బంగారం బిస్కెట్లను తీసుకొచ్చాడు. ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారుల చెకింగ్స్ నుంచి తప్పించుకోగలిగాడు. అయినప్పటికి గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్లిపోతున్న టైంలో తమకు అడ్డంగా దొరికిపోయాడని అధికారులు చెప్పుకొచ్చారు. దొరికిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని.. నిందితుడితో పాటు.. మరో వ్యక్తిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ బంగారం ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన మరో వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

**విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, నవంబర్ 17:** వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ – ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగ్గా ÷నైల్ మెరిట్ లిస్ట్(ఉద్యోగానికి ఎంపికైన వారి జాబితా)ను విడుదల చేసింది. కొత్తగా ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.




సంపాదకీయం

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు!

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యాయని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్‌ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

**అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం**

**ఢాకా ట్రిబ్యునల్ కోర్టు సంచలన తీర్పు**



**ఢాకా,నవంబర్ 17:** ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రిబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్ర్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రిబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

**ఇది కేవలం ట్రైలర్ మాత్రమే**

**పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు**

**చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది**



న్యూఢిల్లీ, నవంబర్ 17: పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లు పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత పక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై మాట్లాడుతూ, 370వ అధికరణ రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు తగ్గాయని చెప్పారు.

# నేడు టీటీడీ ఆర్జిత సేవా టికెట్లు విడుదల

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం**



**తిరుమల, నవంబర్ 17:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

# రేపు పుట్టపర్తికి ప్రధాని మోడీ రాక



**అమరావతి, నవంబర్ 17:** పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న పుట్టపర్తిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భక్తులకు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించింది. గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. అంతేకాకుండా సమీప జిల్లాలకు చెందిన జేసీ, 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



# ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

**ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్**

**ఎన్‌ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు**

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్‌ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్‌ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమిర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్‌ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమిర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్‌ఐఏ వెల్లడించింది. అమిర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తదుపరి విచారణలో భాగంగా ఉమర్ ఉపయోగించిన మరో కారునూ ఎన్‌ఐఏ స్వాధీనం చేసుకుంది. ఇంతవరకూ గాయపడిన బాధితులతో సహా 73మంది సాక్ష్యులను ఎన్‌ఐఏ విచారించింది. మరోవైపు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రమేయం, మోసం, ఫోర్జరీకి పాల్పడిన ఆరోపణలపై అల్-ఫలాహ్ యూనివర్శిటీ చైర్మన్‌కు ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీ చేశారు. యూజీసీ, ఎన్ఏఏసీ లేవనెత్తిన ఆందోళనలపై రెండు ఎఫ్ఐఆర్‌లనూ నమోదు చేశారు. యూనివర్శిటీ గుర్తింపు క్లెయిమ్స్‌పై జరిపిన సమీక్షలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్టు గుర్తించారు.


# అన్నదాత సుఖీభవ

మొదటి పేజీ తరువాయి

అందజేసినట్లు అవుతుంది. ఈ నెల 19న ముఖ్యమంత్రి చంద్రబాబు కమలాపురంలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొని ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. పుట్టపర్తి పర్యటన ముగించుకున్న అనంతరం ఆయన మధ్యాహ్నం కమలాపురం చేరుకుంటారు. ఈ కార్యక్రమాన్ని కేవలం నిధుల విడుదలకే పరిమితం చేయకుండా, వ్యవసాయ రంగంలో ప్రభుత్వ ఆలోచనలను, భవిష్యత్ ప్రణాళికలను రైతులకు వివరించేలా నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10 వేలకు పైగా రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు స్థానికంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యాలు, ప్రకృతి సేద్యం, భూసార పరీక్షల ప్రాముఖ్యత, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా పంటకు అదనపు ధర కల్పించడం వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

### కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు

ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం



కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది. ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

**అమరావతి :** విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ పాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

### ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం

**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

# ఎమ్మెల్యే భార్యకు డిజిటల్ అరెస్ట్ వేధింపులు

### ఏడుగురిని అరెస్ట్ చేసిన కడప పోలీసులు

**కడప :** డిజిటల్ అరెస్టు పేరుతో పలువురిని సైబర్ క్రిమినల్స్ ఇటీవల మోసం చేస్తున్నారు. సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులు పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను సైతం డిజిటల్ అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పుట్టా సుధాకర్ యాదవ్ . ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు. డిజిటల్ అరెస్ట్‌కు పాల్పడిన నిందితుల్లో ఢిల్లీకు చెందిన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ నుంచి సైబర్ నేరస్తులు రూ. 1.7 కోట్లు మోసం చేశారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# తిరుమల పరకామణి కేసులో ఎవరినీ వదిలిపెట్టం

మొదటి పేజీ తరువాయి



ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. అయితే తిరుమల చుట్టూ రాజకీయ కుట్రలతో భక్తులు మనస్తాపం చెందారని మంత్రి పార్థసారథి అన్నారు. వైకాపా తీరుపై మంత్రి పార్థసారథి మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. 2023లో రూ.100 కోట్ల విలువైన పరకామణి చోరీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దర్యాప్తు లేకుండా ఛార్జ్‌షీట్ వేశారని, గతంలో ముద్దాయి రవిని వైకాపా పెద్దలు బయటకు తీసుకొచ్చారని చెప్పారు. స్వామివారి ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దోపిడీలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సతీశ్ హత్య కేసులో సీబీఐ విచారణ కోరడం.. వైకాపా ద్వంద్వ వైఖరికి నిదర్శనం. వివేకా కేసులో సీబీఐ అధికారులను బెదిరించి విచారణను అడ్డుకున్నారు. హత్యలు చేయడం సీబీఐ విచారణ కోరడం వైకాపాకు అలవాటే. సతీశ్ కుటుంబం హత్య అని చెబుతుంటే.. ఆత్మహత్య అని వైకాపా ప్రచారం చేస్తోందని పార్థసారథి మండిపడ్డారు. పరకామణి కేసు వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలి అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇక, సాక్ష్యం చెప్పడానికి వస్తున్న మాజీ ఎవీఎస్ఓ సతీష్‌కుమార్ హత్యకు గురయ్యాడు.. గతంలో వివేకానందరెడ్డి హత్య కేసులో అసత్యాలు ప్రచారం చేసినట్లే.. సతీష్ హత్య కేసులోనూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్య అని వైసీపీ నేతలు ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. ఆయన హత్య కేసులో వైసీపీ నేతలకు ఎందుకంత ఉత్సాహం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది వెంకన్న భక్తులు తిరుమల చుట్టూ జరుగుతున్న రాజకీయ కుట్రలను చూసి తీవ్ర మనస్తాపం చెందుతున్నారు.. 29-04-2023న సుమారు 100 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ పరకామణి నుంచి దొంగతనం జరిగింది అని మంత్రి పార్థసారథి చెప్పుకొచ్చారు. వందల కోట్ల స్వామివారి సొమ్ము చోరీకి గురైతే గత ప్రభుత్వం కేవలం చిన్న చిన్న సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కీలక నిందితుడు రవికుమార్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి ఇంటరాగేషన్ చేయకుండా, రాచ మర్యాదలతో నోటీసు ఇచ్చి, కాఫీ-టిఫిన్ పెట్టి సాగనంపారు.. కేసు నమోదైన ఒక నెలలోనే ఎలాంటి దర్యాప్తు లేకుండా పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని ఆరోపించారు. అయితే, 1-6-2023న ఫిర్యాదు చేసిన సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ అని జాయింట్ మెమో ఇచ్చారు.. ఈ కేసు రాజీ పడటానికి ఫిర్యాదు చేసిన సతీష్ కుమార్‌కు ఏమాత్రం అర్హత లేదని మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇక, వైసీపీ పెద్దల సొత్తా.. లేక కోట్లాది మంది భక్తులు ఆరాధించే స్వామివారి సొత్తా రాజీ చేసుకోవడానికి అని పార్థసారథి అడిగారు. ఒక్క రోజు కూడా జైలుకు పోకుండా ముద్దాయి రవికుమార్‌ను సగర్వంగా బయటికి తీసుకొచ్చారు వైసీపీ పెద్దలు.. రూ. 100 కోట్ల విదేశీ కరెన్సీ దోపిడీ నిందితుడితో రాజీ చేసి, స్వామివారి పేరిట కేవలం రూ.14 కోట్ల ఆస్తులు రాయించుకోవడం పెద్ద స్కామ్ అన్నారు. టీటీడీ బోర్డు అజెండాలో భక్తుడు రవికుమార్ దానం చేశాడని రాసి రికార్డు చేశారు.. దొంగతనం చేసిన వ్యక్తి భక్తుడా అని ప్రశ్నించారు. అలాగే, టీటీడీ విజిలెన్స్ స్వయంగా తమ రిపోర్టులో 'పోలీసుల ఒత్తిడి వల్లే లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నామని రాసుకున్నారు.. ఆ ఒత్తిడి తెచ్చిందెవరని అనుమానం వ్యక్తం చేశారు.

# పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు

మొదటి పేజీ తరువాయి

విజయవంతమవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతోషం వ్యక్తంచేశారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. వారంతా పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలు విడుదలైన రోజే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. దీనివల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహాయజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్‌సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్‌లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వి.సి.సజ్జనార్‌కి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. బెట్టింగ్ మాఫియా, పోంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటివల్ల ప్రజలు ఏవిధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో చైతన్యపరుస్తున్నారు. పోంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏవిధంగా మోసానికి గురై నష్టపోతున్నారో ఆయన ఓ సందర్భంలో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని పవన్‌కల్యాణ్ ప్రశంసించారు. పైరసీతో సినీరంగానికి చాలా నష్టం జరిగిందని, దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్తంభ తిరుమంజనం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ..ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూలమూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, అందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి.శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శ్రీ శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు

**అమరావతి :** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్పౌజ్ గ్రౌండ్స్ ఆధారంగా ఇంటర్ డిస్టిక్ట్ ట్రాన్స్‌ఫర్‌కు అనుమతిస్తూ కొత్త గైడ్‌లైన్స్‌తో పాటు జీవోను రిలీజ్ చేసింది. ఈ ఆర్డర్లు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సచివాలయ సిబ్బందికి ఉపశమనం కలిగించనున్నాయి. అయితే, ఈ బదిలీలు పూర్తిగా ఉద్యోగుల స్వచ్ఛంద రిక్వెస్ట్ ఆధారంగా మాత్రమే అమలు కానున్నాయి. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ సమర్పించాలని వెల్లడించింది. అయితే, ట్రాన్స్‌ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే అర్హులు అని ఏపీ సర్కార్ తెలిపింది. హజ్‌బెండ్/ వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండాలనే నిబంధన ఉంది. ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌజ్ గ్రౌండ్స్ వర్తించదని పేర్కొనింది. ఇక,డిసిప్లినరీ లేదా ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్‌ఫర్ కి అర్హత లేదన్నారు. అలాగే, నో డ్యూస్ సర్టిఫికేట్లు తప్పనిసరి చేసింది. మెరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు ఉండనున్నాయి.

# ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్

### ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

**అమరావతి :** ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ కల్పించాలని ఎఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్కే చిన్నప్ప ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఫలితం దక్కలేదు వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# డ్రగ్స్ నిరోధంపై అవగాహనకు 'సంకల్పం'

### అమరావతి విట్ వర్సిటీలో నేడు కార్యక్రమం

**గుంటూరు :** డ్రగ్స్ నిరోధంపై అవగాహనకు 'సంకల్పం' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అమరావతి విట్ వర్సిటీలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. డ్రగ్స్ విక్రయిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఠా నుంచి 17 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ముఠా బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి ఇక్కడ సరఫరా చేస్తున్నారని, బెంగళూరులో డ్రగ్స్ తయారీదారులను గుర్తించాల్సి ఉందని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ ముఠాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదం దిగ్భ్రాంతి.

**● శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**

**హైదరాబాద్ నవంబర్17( సమయం న్యూస్). :** సౌదీ అరేబియాలో భారతీయ యాత్రికులతో ఉన్న బస్సు ఘోర ప్రమాదానికి గురైన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. ఈ ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన హజ్ యాత్రికులు మరణించడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు, మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ" రహమతాబాద్ దర్గా సందర్శించాలనే భక్తులకు" శుభవార్త



**పరిగి ఆర్టీసీ డీఎం కె. కృష్ణమూర్తి"**

**పరిగి మున్సిపల్(మం)సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి డిపో నుండి నవంబర్ 20. 11.2025 ప్రసిద్ధ పవిత్ర మైన" రహ్మతాబాద్ దర్గా, నెల్లూరు దర్గా, ఖస్నూర్ దర్గా, కడప దర్గా సందర్శించాలని మన పరిగి,వికారాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక, అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించారు.తేదీ: 20.11.2025 గురువారం సాయంత్రం 4 గంటలకు పరిగి నుండి బయలుదేరి తేదీ 21.11.2025శుక్రవారం నాడురామతాబాద్ దర్గా, నెల్లూరు దర్గా,ఖస్నూర్ దర్గా దర్శించుకుని తిరిగి రమతాబాద్ వచ్చి రాత్రికి అక్కడే నిద్రించి మరుసటి రోజు 22.11.2025 ఉదయం కడప దర్గాను దర్శించుకుంటూ సాయంత్రానికి 6.00 గంటలకు పరిగి చేరుకుంటుంది.30 మంది ప్రయాణికులు ఉంటే మీ గ్రామం/ కాలనీ నుండి కోరుకున్న చోటికి తక్కువ ధరలో పంపించ బడునుటిక్కెట్ ధర ఒక్కరికి 3000/-లిరూపాయలుఅడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు -9490215648 9440313917 ,,7569065644 గారిని సంప్రదిం చగలరు. కావున భక్తులందరూ పవిత్రమైన ఈ దర్గాలను దర్శించుకుని సకల సుఖాలు పొందవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కె. కృష్ణమూర్తి డిపో మేనేజరు-పరిగి.

## మెదక్ జిల్లా అధికారులు, ప్రజలకు విన్నపం.

**● విహాహల కు వయస్సు నిర్ధారణ ఆధార తో కాకుండా బర్త్, లేదా**

**● ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తప్పని సరి**

**● జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి**

**మెదక్ నవంబర్17( సమయం న్యూస్) :** జిల్లాలోని మండల, గ్రామ, తండాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫంక్షన్ హాల్ యజమానులకు, ఫోటోగ్రాఫర్ ల కు, బ్యాండ్ వారికీ, పురోహితులు, ఫాస్టర్లు, ఖాజాలు, ప్రజలకు తెలియచేయునది ఏమనగా.. మన జిల్లాలో ఎక్కడైనా వివాహము నిశ్చయము అవుతున్నది అని తెలిసిన వెంటనే అమ్మాయికి, అబ్బాయికి వివాహ వయస్సు తెలుసుకొని ఒకవేళ వారికి అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండని పక్షాన మన అందరము తొలి దశలోనే బాల్య వివాహం జరగకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం, వివాహాన్ని ఆపడం ద్వారా బాల్యాన్ని రక్షించుకున్న వారిని అవుతాము. పక్క జిల్లా వారు మన దెగర వివాహం అయినా మన జిల్లా వివాహం అయినా సరే, వయసు నిర్ధారణ చేసుకోవాలి %ఖుుఒస్త్ఖుతీ% కార్డు ప్రామాణికం కాదు బర్త్, సర్టిఫికెట్ లేదా ఎడ్యుకేషన్ సర్టికేట్ చూసి వయసు నిర్ధారణ చేసుకోవాల్సింది గా కోరానైనాది.కావున దయచేసి అందరూ ఈకార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున కోరుతూన్నాము.

## కళాకార్ బాల రత్నా అవార్డ్



**నిజామాబాద్ నవంబర్17( సమయం న్యూస్) :** హైదరాబాద్ బిర్లా ఆడిటోరియం లో ఆదివారం జరిగిన కళాకార్ బాల రత్న అవార్డు ది2025 కి ఎంపికైన "ఇందూరు నృత్య కళాకారిణి తేలి విభ శ్రీ ( కామాఖ్య ) "తన దైన శైలి తో శాస్త్రీయ నృత్యం / వెస్ట్రన్ / folk తో పాటు పలు టీవీ షోలు, పలు సినిమా చైల్డ్ ఆర్టిస్ట్ గా, యాడ్ షోలు అలాగే ఫ్యాషన్ షోలు ఇచ్చినందుకు గాను " మల్టిపుల్ టాలెంటెడ్ గర్ల్" గాను "బాలరత్న అవార్డ్ ది 2025 " గౌరవ సయ్యద్ మీర్ గారు ది కెమెరామెన్ మరియు ట్వింకిల్ కపూర్ దిactress చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ అవార్డ్ రావడం పట్ల చిన్నతనం నుండి కష్టపడి నా వెన్నంటు ఉంటు నన్ను ప్రోత్సహిస్తున్న తల్లి తండ్రులకు అంకితం చేస్తున్నాను, అని విభ శ్రీ భావోగ్వేదం తో తెలిపింది.నన్ను వెస్టన్ డాన్స్ లో పరిపక్వత చేసి ఎన్నో మెరుగులు నేర్పిన నా గురువు పసునూరి వినయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు...

అలాగే శాస్త్రీయ నృత్య గురువు కరణం శ్రీనివాస్ గారికి పాదాభి వందనాలు

అలాగే కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ గారు వెంకటేశ్వర రావు గారు ప్రోత్సాహానికి ప్రత్యేక వందనాలు ....

## బస్సు ప్రమాదంపై తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ తీవ్ర విచారం .

**హైదరాబాద్ నవంబర్17( సమయం న్యూస్) :** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో హైదరాబాద్ యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ హృదయ విదారక సంఘటన అనేక కుటుంబాలకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, మృతులకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేసినట్లు గవర్నర్ తన సందేశంలో తెలిపారు. మృతుల ఆత్మలకు శాశ్వత శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయాలను అందించడానికి మరియు సంబంధిత అధికారులతో సరైన సమన్వయాన్ని నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గవర్నర్ ఆదేశించారు.

# ముదిరెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన నారాయణపేట జిల్లా కలెక్టర్

**● కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన**

**● ఇందిరమ్మ ఇండ్ల ను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు.**

**● ( గృహ ప్రవేశం చేశారు.)**









**గుండుమాల్ మండలం, నవంబర్,17,సమయం న్యూస్)** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం ఆరు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు.గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతున్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని, నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని, వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయని, ఏ.ఈ. ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తమన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని, వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర సాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని, నిజానికి 5 లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని, 5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ఎవరెవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఏది ఏమైనా, ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చెర్మెన్ వార్ల విజయకుమార్, హౌసింగ్ పీడీ శంకర్, గుండుమల్ తహాసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీతో నేరుగా మాట్లాడండి! 'డైల్ యువర్ ఎస్పీ ' కార్యక్రమం మొదలు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి.

**● ప్రతి సోమవారం ఉదయం 11 గం. నుండి 12 గంటల వరకు**

**● జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా**

**● ప్రజలకు అందుబాటులో ఉంటారు**



**వికారాబాద్, నవంబర్,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ రోజు 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి."ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది," అని తెలిపారు.ప్రతి సోమవారం,ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు.

జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీడ్ పథకానికి అర్హులకు కావాల్సిన డిఎన్ఓ సర్టిఫికేట్ జారీ విధివిధానాలపై చర్చ.

**హైదరాబాద్ నవంబర్17( సమయ్దం న్యూస్). :** రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం ఈరోజు ఉదయం 11:30 గం౦ఎలకు ఖైరతాబాద్లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి మరియు కమిషన్ మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాల మాయ దేవి, ఐ.ఏ.ఎస్., పాల్గొన్నారు.నేటి సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, ప్రత్యేక అధికారి కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్ హాజరయ్యారు.ఈ సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న సీడ్ పథకానికి అర్హులకు కావాల్సిన డిఎన్ఓ సర్టిఫికేట్ జారీ విధివిధానాలపై చర్చించారు. దీనిపై త్వరలోనే కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల కుల వివరాల సేకరణపై కమిషన్ చర్చించింది. వివరాల సేకరణ చివరి దశకు చేరుకుందని మొత్తం 345 ప్రభుత్వ విభాగాలలో ఇంకా 45 ప్రభుత్వ విభాగాలు వివరాలు అందించాలని గుర్తించి త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. మరో 10 రోజుల్లో వివరాలు సమర్పించని విభాగాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు విద్యార్థుల వివరాల



సేకరణ కూడా వేగవంతం చేయాలని కమిషన్ నిర్ణయించింది.కమిషన్ కార్యాలయంలో బీసీ కులాలకు సంబంధించిన పుస్తకాలు, రీసెర్చ్ మెటీరియల్, వివిధ రిపోర్టులు మొదలగు వాటితో లైబ్రరీని పటిష్ఠపరచాలని కమిషన్ నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక రీసెర్చ్ అసోసియేట్ ను నియమించాలని కమిషన్ నిర్ణయించింది

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ




**ఖమ్మం, నవంబర్ 17:( సమయం న్యూస్ ) :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎప్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నాణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారరు.

# గ్రామ ప్రజలు సోదరా భావంతో మెలగాలి

● మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్.
● కొత్త పల్లి మండల కేంద్రాన్ని సందర్శించిన
● మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్..





**కొత్తపల్లి మండలం, నవంబర్,17,(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గ్రామలలో శాంతి%-%భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ సోమవారం కొడంగల్ నియోజకవర్గం లోని కొత్తపల్లి సందర్శించారు. గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు సమస్యలుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ చరిత్ర విభాగం మరియు తెలంగాణ వారసత్వ శాఖ

● (డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్) మధ్య అవగాహన ఒప్పందం
● ప్రిన్సిపాల్ డాక్టర్. బి. శ్రీనివాస్ రెడ్డి
● ఎంఓయు పత్రాలతో తెలంగాణ వారసత్వ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్. కె. అర్జున్ రావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి
● ప్రొఫెసర్ కె.అర్జున్ రావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది





**కొడంగల్ మున్సిపల్(మం)నవంబర్,17(సమయం న్యూస్)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోడంగల్ చరిత్ర విభాగం మరియు తెలంగాణ వారసత్వ శాఖ (డిపార్ట్మెంట్ అఫ్ హెరిటేజ్ )మధ్య సోమవారం ఎం. ఓ. యూ (అవగాహనా ఒప్పందం) జరిగింది. తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. అర్జున్ రావు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ఈ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్. కె. అర్జున్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోడంగల్ తో అవగాహనా ఒప్పందం తమకు సంతోషదాయకమని, డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సంస్థ జరిపే చారిత్రక తవ్వకాలు, ఇతర అధ్యయన కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల వారు చరిత్ర సబ్జెక్ట్ పట్ల ఆకర్షితులై భవిష్యత్తులో గొప్ప చరిత్రకారులుగా మారే అవకాశం ఉందన్నారు. ఎం. ఓ. యూ కై కళాశాల ప్రిన్సిపాల్ మరియు చరిత్ర విభాగం చూపిన చొరవను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వారసత్వ విభాగంతో తమ కళాశాల అవగాహనా ఒప్పందం చేసుకోవడం కళాశాల చరిత్రలోనే ఒక చారిత్రక ఘట్టం అని, ఈ అవగాహనా ఒప్పందం తమకు ఎంతో లాభదాయకమని, దీని వల్ల తమ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు, వారసత్వ విభాగం జరిపే చారిత్రక తవ్వకాలు, అధ్యయనాలలో స్వయంగా పాల్గొని చరిత్ర పరిజ్ఞానాన్ని, చరిత్ర సబ్జెక్టు పట్ల ఆసక్తిని పొందగలరని, వారసత్వ విభాగ నిపుణుల ద్వారా కళాశాలలో సెమినార్లు, కార్యశాలలు, శిక్షణా కార్యక్రమాలు, పురాతన వస్తు ప్రదర్శనలు, విస్తరణోపన్యాసాలను నిర్వహించే అవకాశం ఉంటుందని, పరిశోధనా పత్రాలను సమర్పించే గొప్ప అవకాశం కూడా లభిస్తుందని, విద్యార్థులు పురాతన విగ్రహాలు, వస్తువులు, నాణేలు వంటి వాటిని అధ్యయనం చేస్తారని తెలిపారు. అంతేగాకుండా తమ విద్యార్థులు వారసత్వ శాఖ యొక్క మ్యూజియం లను క్షేత్ర పర్యటనల ద్వారా సందర్శించే గొప్ప అవకాశం కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారసత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. పి. నాగరాజు,అసిస్టెంట్ డైరెక్టర్ బి. మల్లు మరియు కళాశాల చరిత్ర విభాగాధిపతి డా. ఇ. సోమ్లా పాల్గొన్నారు.

# దోరెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్





**మద్దూరు మండలం, నవంబర్,17,(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం దోరెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకుని ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో గుడ్డు ఎన్ని సార్లు ఇస్తారని విద్యార్థులతో ఆరా తీశారు. ఉదయం అల్పాహారం ఏమేమి ఇస్తున్నారని అడిగారు. డైట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎస్ ఏ – 1 ఎలా ఉందని, పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు. పది గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# పద్మశాలి పేదలకు చేయుత అధ్యక్షుడు బొల్లి బత్తుల దేవదాస్



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 17 :** గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి నిరుపేద చేనేత కార్మికులు ఆడెపు జగదీష్. బింగి ఆంజనేయులు దేవసాని పోశెట్టి కుటుంబాలకు ఈరోజు సుమారు 5000 రూపాయల విలువగల బియ్యము నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. పద్మశాలి సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం తరువాత తొలి సహాయం అందజేయడం జరిగిందని పద్మశాలి అధ్యక్షుడు బొల్లిబత్తుల దేవ దాసు అన్నారు మునుముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పద్మశాలి కుల బంధువులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటామన్నారు. కుల బంధువులందరూ మమ్ములను ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి మేము రుణపడి ఉంటామన్నారు. వారికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అనేక రకాలైన సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు. కోట కిషోర్ . ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు. కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్. సహాయ కార్యదర్శి పాషికంటి శ్రీనివాస్ ,సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు గాడిపల్లి అనూప్ జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి కుడికాల రమేష్ గజ్వేల్ యువజన అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్ కుమార్ యువజన ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల నాగరాజు నేత యువజన సంఘ ఉపాధ్యక్షులు సబ్బుని చంద్రమౌళి దేవసాని వాసుదేవ్ ,సిద్దిపేట్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, పద్మశాలి గౌరవ ముఖ్య సలహాదారుడు తల కొక్కుల మధుసూదన్ మంగళ్పల్లి సత్యం విష్ణు నర్సింలు భాస్కర్ ప్రసాద్ నల్ల శివకుమార్ పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేసినారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు - కమ్మరి శ్రీను

● జర్నలిస్ట్ లకు ఘన సన్మానం



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 17 :** జాతీయ జర్నలిస్ట్ దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు చిరు సన్మానం చేశారు అందులో భాగంగా విలేకరులకు సత్కరించి అభినందనలు తెలిపిన కమ్మరి శ్రీను మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టు వృత్తిలో విశేష సేవలు అందిస్తూ ఎన్నో ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న జర్నలిస్టులకు జాతీయ జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బారు అరవిందు, నాయిని సందీప్, పబ్బ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# లంచం కేసులో డిప్యూటీ తాసిల్దారు అరెస్ట్



**ఖమ్మం నవంబర్ 17:( సమయం న్యూస్ ) :** ఒక రేషన్ డీలర్ నుండి 30 వేల లంచం డిమాండ్ చేసి , మరో ఇద్దరి ద్వారా ఆ డబ్బును తీసుకుంటున్న నేపథ్యంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ యాకుబ్ పాషా ను సోమవారం ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈనెల ఏడవ తేదీన డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ యాకూబ్ పాషా ఏడవ తేదీన నియోజకవర్గంలోని టేకులపల్లి లో ఒక రేషన్ షాపును తనిఖీ చేసి , స్టాకు తక్కువ ఉందని ఆ షాపును సీజ్ చేశారు. కాగా ఆ రేషన్ షాపు డీలర్ అయిన మహిళ కు షాపు తిరిగి పునరుద్ధరించాలంటే డిప్యూటీ తాసిల్దార్ 30 వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఇల్లందు రేషన్ షాపు డీలర్ మండల అధ్యక్షుడు శబరీష్ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కు ఆ డబ్బును ఇవ్వాలని ఆ మహిళ డీలర్ కు చెప్పగా ఆమె ఆ డబ్బును ఆ డీలర్ అధ్యక్షుడు కి ఇవ్వగా ఆ డబ్బును టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కు బయట ఓ షాపులో ఇస్తున్న క్రమంలో వారిద్దరితోపాటు ఇప్పుడు తాసిల్దార్ ను కూడా అరెస్టు చేసినట్లు ఏసీబీ డిఎస్పి వై. రమేష్ ప్రకటించారు.





**బాన్సువాడ నవంబర్17 (సమయం న్యూస్ ) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ పట్టణంలోని కోటగల్లీలో జరిగిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు కూడా పాల్గొన్నారు. తరువాత కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సోమేశ్వర గ్రామంలోని శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో పట్టణ మరియు నసురుల్లాబాద్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ గా వేద సాహితీ

● పాఠశాల డైరెక్టర్ గా వేద సాహితీ.






**బాన్సువాడ ,నవంబర్ 17( సమయం న్యూస్) :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో నూతన మార్పులను అమలు చేయాలనే లక్ష్యంతో ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం ముందడుగు వేసి, పాఠశాల అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆక్స్ఫర్డ్ స్కూల్ నూతన డైరెక్టర్గా ప్రముఖ విద్యావేత్త పంతులు నరేష్ తనయ వేద సాహితీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎం.సి.ఎ పట్టా పొందుతున్న వేద సాహితీకి అంగ్ల భాషలో ప్రావీణ్యత, సాంకేతిక పరిజ్ఞానపట్ల దిట్టత వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. విద్యారంగంలో జరుగుతున్న మార్పులను లోతుగా అధ్యయనం చేసిన ఆమె, విద్యార్థులలో నూతన నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరం అని భావిస్తున్నారు. 21వ శతాబ్దపు అవసరాల ప్రకారం డిజిటల్ లిటరసీ, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కరణ దక్షత, క్రిటికల్ థింకింగ్ వంటి నైపుణ్యాలను విద్యార్థుల్లో బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పుస్తక జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా జీవన నైపుణ్యాలు పొందేలా ప్రోగ్రామ్లు రూపొందించనున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయులకు ఆధునిక బోధన విధానాలపై శిక్షణలు అందించడం, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం, తరగతి వారీగా చదువు నాణ్యత పెంపు, సృజనాత్మక వాతావరణ నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపు, నూతన క్లబ్బుల స్థాపన, పోటీల నిర్వహణ, ప్రతిభ వెలికి తీయడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి పెంపొందించడం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని వేద సాహితీ పేర్కొన్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను మరింత బలోపేతం చేసి, ఉపాధ్యాయ%-%విద్యార్థి సంబంధాలను సానుకూలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, విలువల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని వేద సాహితీ స్పష్టం చేశారు. ఆక్స్ఫర్డ్ స్కూల్‌ను జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలో కూడా ఒక మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంపూర్ణ శక్తితో కృషి చేస్తానని ఆమె తెలిపింది.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్, నవంబర్, 17(సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమ వారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యా దులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ మరియు కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన
- మధ్యాహ్న భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్-ప్రతిక్ జైన్



**వికారాబాద్, నవంబర్,17,సమయం న్యూస్) :** మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరియు కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలి-కలెక్టర్

- ప్రాథమిక పాఠశాల అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**గుండుమాల్ మండలం, నవంబర్,17,(సమయం న్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెల నెలా ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 26 మంది గర్భిణీల నమోదు కు గాను ప్రసవాలకు గాను 22 సిజరిన్ లు కాగా వాటిలో 15 ప్రైవేటులో జరిగాయని, 4 ఆరోగ్య కేంద్రంలో జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ ఆమె ఆదేశించారు. హెచ్.బి తక్కువ ఉన్న గర్భిణీలకు ఐరన్ మాత్రం అందించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఆస్పత్రిలో నిమోనియా కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని ఆరా తీశారు. టీబీ ముక్త్ అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నారా ? క్యాంపులో ఎన్ని ఓ పీ లు చూస్తారని, క్యాంపులో మొబైల్ ఎక్స్ రే యంత్రం అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి లో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగిన కలెక్టర్ కు తాగు నీటి సమస్య, ఒక ఇన్వెటర్ కావాలని సిబ్బంది కోరారు. న్యూట్రిషన్ డే, ఎన్సిడి స్క్రీనింగ్ గురించి వాకబు చేశారు. ట్యాబ్ లో సరైన వివరాలు నమోదు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో బాలబాలికలకు ఐరన్ ఫ్లోరిక్ మాత్రలను ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ కేంద్రంలో 20 మంది పిల్లలకు గాను 14 మంది ఉండటంపై వివరణ కోరారు. అంగన్ వాడీ కేంద్రం అపరి శుభ్రంగా ఉండటం, లైట్లు సరిగ్గా లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పది రోజుల్లో తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తాం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 17: ( సమయం న్యూస్) :** సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం రేటు నిర్దారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించామని అన్నారు. బాజుమల్లాయి గూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు.

రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డి క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు. 2022 నుంచి భూముల ధరల సవరణ జరగలేదని, భూముల ధరల సవరణ జరిగినా కూడా 10 నుంచి 15 శాతం కంటే ఎక్కువ పెరగదని, రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతి సంవత్సరం 11 శాతం చొప్పున పెంచి ఎకరం విలువ 3 లక్షల 59 వేల అవుతుందని, వీటికీ 4 రెట్లు పెంచి 14 లక్షల 37 వేలు, అదనపు విలువ పెంచితే 14 లక్షల 50 వేల వరకు మాత్రం పరిహారం ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చివరికి బాజుమల్లాయిగూడెం గ్రామ రైతులకు ఎకరానికి 15 లక్షలు, రేలకాయపల్లి గ్రామ రైతులకు ఎకరానికి 16 లక్షల రూపాయలు భూమికి పరిహారం అందుతుందని అన్నారు. భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, ఇతర నిర్మాణాలకు విడిగా పరిహారం అందిస్తామని అన్నారు. ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిన తేది ముందు నుంచి 3 సంవత్సరాల వరకు లావాదేవీలు పరిశీలించి సరాసరి ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. భూములలో ఏవైనా పరికరాలకు, నిర్మాణాలకు పరిహారం మిస్ ఐతే దరఖాస్తు అందిస్తే మరోసారి పరిశీలించి పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. రైతులను అనవసరంగా మభ్యపెట్టి మోసం చేయాలనే ఉద్దేశం జిల్లా యంత్రాంగానికి లేదని, రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, చర్చించి సాధ్యమైనంత మేరకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ఎకరానికి 35 నుంచి 40 లక్షల చొప్పున పరిహారం ఇప్పించాలని, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు
- పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు



**పూడూర్ మండలం,నవంబర్,17(సమయం న్యూస్) :** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద ఉమ్మేంతాల్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయి అని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అదేవిధంగా షీ టీమ్ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద "షీ" టీమ్ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 181,100 నంబర్లకు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం గురించి వివరించారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. "షీ" టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, హాస్పిటల్ , చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన షీ టీమ్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాధిక, ఉపాధ్యాయులు తో పాటు "షీ" టీమ్ సభ్యులు బి. సావిత్రి పాల్గొన్నారు.

# పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.
- చిన్నారి నుంచి సీనియర్ సిటిజన్ వరకు అందరికీ గ్రంథాలయ సేవలు
- గ్రంథాలయంలో క్విజ్, వ్యాస రచన పోటీలు ,
- జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన.



**సంగారెడ్డి నవంబర్17( సమయం న్యూస్). :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. వారి అధ్వర్యంలో గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగితెలు సుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు లబ్ధిదారులకు ఉపకరణాల అందజేత

- జిల్లా కలెక్టర్ .



**సంగారెడ్డి నవంబర్ 17( సమయం న్యూస్). :** నేడు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాల మేరకు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి వెంటనే చర్యలు చేపట్టి ముగ్గురు లబ్ధిదారులకు అవసరమైన ఉపకరణాలను అందజేశారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను దీర్ఘకాలం వేచి చూడకుండా వేగంగా అందించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు . ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనను కేసు వారీగా పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి, అవసరానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం, అత్యంత ప్రాధాన్యత గా ఉన్నదని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు. తక్షణ స్పందన పై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, నశాముక్త భారత్ అభియాన్ జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. దాని భాగంగా తేది :18-11-2025 మంగళ వారం, సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి తెలిపారు. యువతలో మత్తు పదార్థాల మానసిక, శారీరక హానికారక ప్రభావాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిజ్ఞను చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేలా మార్గనిర్దేశం చేయాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పరిపాలన తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

# మహబూబ్ సుభాని దర్గాను యధా స్థానంలోనే ఏర్పాటు చేయాలి

- ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షులు-ఎస్కె.గుల్షన్



**కొడంగల్ మున్సిపల్(మం)నవంబర్,17(సమయం న్యూస్) :** ఎంఐఎం నాయకులు గుల్షన్ మాట్లాడుతూ.. కొడంగల్ రోడ్డు విస్తరణలో తొలగించిన మహబూబ్ సుభాని దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలుకు నోచుకోవడం లేదు. మహబూబ్ సుభాని దర్గా, స్మశాన వాటికల తొలగింపు విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో కలిసిన సందర్భంలో దర్గాను అక్కడే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినా.. నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా మహబూబ్ సుభాని దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుస్సేన్, షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజర్, ఎండీ.అమీర్ హుస్సేన్, ఎండీ.రెహన్, ఎండీ.షానవాజ్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు

- టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు



**నారాయణపేట,నవంబర్,17(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా దామరగిద్ద మండలం కాన్కుర్తి నుండి నారాయణపేట మీదుగా ఉట్కూరులో పత్తి తీయడానికి వెళ్తున్న కూలీలు పరిమితికి మించి ప్రమాదకరంగా,పెద్ద సంఖ్యలో ఒక్కొక వాహనంలో 40 నుండి 50 మంది వరకు ప్రయాణిస్తున్న మూడు వాహనాలను పట్టుకుని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఇలా గూడ్స్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అనుకోకుండా వాహనాలు ప్రమాదానికి గురైతే పోయేది మీ ప్రాణాలేనని ఇది మీ ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరూ బాధ్యులని ముఖ్యంగా పెద్దలు మీ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాహనాలలో తగిన పరిమితిలో ప్రయాణించాలని, అధిక మొత్తంలో కూలీలు ప్రయాణించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కఠినమైన హెచ్చరికలు జారీ చేసి, రూల్స్‌ను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా వారి ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని మళ్లీ ఇలాంటి కేసులు పునరావృత్తం అయితే వాహనాలను సీజ్ చేసి ఆర్టిఓ కు రాయడం జరుగుతుందని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నా మూడు వాహణాలపై 03 కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ప్రజలు, డ్రైవర్లు ప్రయాణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి2 గాయత్రి, నారాయణపేట టౌన్ పోలీసులు ఏ ఎస్సై అంజిలయ్య, పిసి లు సంతోష్, నరసింహ కూలీలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు మారొచోటికి తరలించొద్దు-కొడంగల్ ప్రజలు



**కొడంగల్ మున్సిపల్(మం) నవంబర్ 17,సమయం న్యూస్) :** మెడికల్ కాలేజీ, గురుకుల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం మరోచోటకు తరలించొద్దని ప్రజలు అన్నారు. కేడీపీ జేఏసీ ఆదర్యంలో సోమవారం కొడంగల్ స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేదుకు పట్టణం లోని ఓ కాలనిలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజాభిప్రాయం సేకరించారు ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పునరాలోచించి శంకుస్థాపన చేసిన చోటనే పనులు కొనసాగించాలి అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గ కేంద్రమైన కొడంగల్ పట్టణం లో మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు తో పాటు మరికొన్ని ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయం చెబుతున్నారు. ఈ కార్యక్రమం లో కేడిపి జేఏసీ కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్,ఏస్ ఎం గౌసన్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మసాని వెంకటయ్య, బస్వారాజ్,విహార్, తదితరులు పాల్గొన్నారు



# మంచు తెర వెనుక మృత్యు భయం!

## ఆదిలాబాద్ అడవుల్లో వణుకుతున్న బతుకులు!

**తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఉత్తర ప్రాంత జిల్లాలైన ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్లలో గత పది రోజులుగా చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. డిసెంబర్ నెల ప్రవేశించక ముందే నమోదవుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు ఈ ప్రాంత గ్రామీణ, గిరిజన వర్గాలను గజగజ వణికిస్తున్నాయి. పగటిపూట సైతం ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జనజీవనం స్తంభించిపోగా, ఈదురు గాలుల కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని దట్టమైన అటవీ ప్రాంతాల నుంచి వీస్తున్న చల్లని గాలుల ప్రభావం ఈ ప్రాంతంలో అధికంగా ఉండటం వలన చలి తీవ్రత అమాంతం పెరుగుతోంది. వాతావరణంలో అసాధారణ మార్పు దీర్ఘకాలిక ప్రజారోగ్య, ఆర్థిక సమస్యలకు సంకేతంగా నిలుస్తోంది. ఆకస్మికంగా పెరిగిన చలి తీవ్రత, శీతాకాలం కోసం సరిగా సిద్ధం కాని ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు, నిరాశ్రయులకు తీవ్రమైన అవస్థలను కలిగిస్తోంది.**

### వాతావరణ శాఖ లెక్కలు..

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సంస్థ, వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, గత వారం రోజులుగా రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు ఉత్తర జిల్లాల్లోనే నమోదవుతున్నాయి. గత కొన్ని రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 9.1°C ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సగటున 9.5°C నుంచి 11°C మధ్య నమోదవుతున్నాయి. కొన్ని అటవీ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8°C కంటే కూడా తక్కువగా పడిపోవడం గమనార్హం. ఉష్ణోగ్రతల తగ్గుదల గత సంవత్సరాల సగటు కంటే అధికంగా ఉండటం వాతావరణ మార్పుల తీవ్రతను సూచిస్తోంది. చలిగాలులు సాధారణ జీవితాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, రైతులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి.

### ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం..

చలి తీవ్రత పెరుగుతున్న కొద్దీ, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధుల బాధితులు అధికంగా ప్రభావితమవుతున్నారు. జలుబు, దగ్గు, ఆయాసం, న్యుమోనియా వంటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగాయి, తద్వారా ఆసుపత్రులలో రోగుల రద్దీ ఎక్కువైంది. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, వైద్య నిపుణుల సూచనల ప్రకారం, అధిక చలి కారణంగా రక్తనాళాలు సంకోచించి, రక్తపోటు పెరుగుతుంది. ఫలితంగా, ఇటీవల గుండెపోటు కేసులు హృద్రోగులలో సమస్యలు పెరగడం ప్రజలలో మరింత ఆందోళన కలిగిస్తోంది. చలి చర్మాన్ని కూడా పొడిబారేలా చేసి, చర్మ సమస్యలకు దారి తీస్తోంది.

### రైతులపై ప్రతికూల ప్రభావం..

ఈ విపరీతమైన చలి వ్యవసాయ రంగంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ప్రస్తుతం యాసంగి పంటకు రైతులు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల నారు ఎదుగుదల మందగిస్తోంది. వరి నారు, కూరగాయల పంటలకు వేడి వాతావరణం అవసరం. కానీ ప్రస్తుత చలి కారణంగా నారుమళ్లు ఆశించినంతగా పెరగడం లేదు, దీనివల్ల నారు నాటు ఆలస్యం అవుతుంది. అంతేకాకుండా, ఉదయం కురుస్తున్న మంచు, పత్తి వంటి పంటల నాణ్యతను కొంతమేర దెబ్బతీసి, రైతుల దిగుబడులు మరియు ఆదాయంపై ప్రభావం చూపుతుంది. కూరగాయల పంటలకు సైతం కాత, పూత తగ్గి దిగుబడులు తగ్గే అవకాశం ఉంది.



### పౌరుల ప్రామాణిక సూచనలు..

ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా, పౌరులు వ్యక్తిగతంగా కొన్ని నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా చలి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఉన్ని వస్త్రాలు, ముఖ్యంగా తల, చెవులు మరియు కాళ్ళను కప్పి ఉంచేలా జాగ్రత్త తీసుకోవాలి. ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఇంటి లోపల ఉండాలి. వేడిగా ఉండే ఆహారం, పానీయాలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారాన్ని (విటమిన్-%జ%, డ్రై ఫ్రూట్స్) తీసుకోవడం ముఖ్యం. రుద్రంగిలో స్థానికులు మంటలు వేసుకున్నట్లుగా, పౌరులు తమకు వీలైనంత వరకు వెచ్చగా ఉండే మార్గాలను ఎంచుకోవాలి. శరీరంలో ఉష్ణాన్ని ఉత్పత్తి చేయడానికి తేలికపాటి వ్యాయామం చేయాలి. వృద్ధులు ఉదయం పూట చలి తీవ్రత తగ్గిన తర్వాతే బయటికి రావాలి. ఈ విపరీత వాతావరణాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, ప్రభుత్వ యంత్రాంగం, పౌరులు సమన్వయంతో పనిచేయడం అత్యవసరం.

### వసతి గృహాలలో వసతుల కొరత..

చలికాలంలో అత్యంత ఎక్కువ ఇబ్బందులు పడుతున్న వర్గం ప్రభుత్వ వసతి గృహాలు (హాస్టల్స్), గురుకులాల్లోని విద్యార్థులు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా సంగారెడ్డి, సూర్యాపేట వంటి జిల్లాల్లోని సంక్షేమ హాస్టళ్లలో వేడినీటి యంత్రాలు పనిచేయకపోవడం, పూర్తిస్థాయిలో దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయకపోవడం గమనార్హం. కోదాడ, సూర్యాపేటలోని ఎస్సీ బాలుర హాస్టల్స్ లో కిటికీలు, తలుపులు విరిగిపోవడం లేదా అసలు లేకపోవడంతో, విద్యార్థులు చల్లని గాలులకు వణుకుతూ నేలపైనే నిద్రిస్తున్నారు. జహీరాబాద్ ఎస్సీ బాలికల వసతిగృహం వంటి శిథిలావస్థకు చేరిన భవనాల్లో సరిపడా మంచాలు లేకపోవడంతో నేలపై కునుకు తీయాల్సి వస్తోంది. ప్రభుత్వ వసతులు లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థల విధి నిర్వహణలో లోపాలను స్పష్టంగా తెలియజేస్తోంది.





### ప్రభుత్వం తక్షణ నివారణ మార్గాలు..

తీవ్రమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం యొక్క విధి నిర్వహణలో వేగం పెంచాలి. ప్రభుత్వ హాస్టళ్లలో యుద్ధ ప్రాతిపదికన వేడినీటి సదుపాయం, సరిపడా దుప్పట్లు, రగ్గులు, పరుపులు పంపిణీ చేయాలి. విరిగిపోయిన తలుపులు, కిటికీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. ఆసుపత్రులలో ఉచిత మందులు, ముఖ్యంగా చలి సంబంధిత వ్యాధుల చికిత్సకు మెరుగైన ఏర్పాట్లు చేయాలి. గుండెపోటు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఉష్ణోగ్రతల తగ్గుదలను తట్టుకునే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు సలహాలు అందించాలి.





### పొగమంచుతో రహదారి భద్రత

చలి తీవ్రతతో పాటు వచ్చే దట్టమైన పొగమంచు రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తోంది. ముఖ్యంగా వేకువజామున మరియు సాయంత్రం వేళల్లో దృశ్యమానత తగ్గిపోవడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు, మలుపులు లేదా మూగజీవాలు సరిగా కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో రహదారిపై ప్రయాణాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. నిపుణులు సూచించిన విధంగా, మంచు ఎక్కువగా కురిసే సమయాల్లో ప్రయాణాలు చేయకపోవడం లేదా అత్యంత నెమ్మదిగా, ఫాగ్ లైట్లు ఉపయోగించి వెళ్లడం తప్పనిసరి. రవాణా, పోలీసు శాఖలు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసి, నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.



ఫిరోజ్ ఖాన్
సీనియర్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

## ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలి



**భూపాలపల్లి, నవంబర్ 17( సమయం న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, క్లినిక్స్ నమోదు (Registration), పునరుద్ధరణ (Renewal) ప్రక్రియలను సమీక్షించారు. రోగుల భద్రత, వైద్య నైతిక విలువలు, అవసరమైన సిబ్బంది, పరికరాలు సంబంధిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో సంబంధిత అధికారులతో కలిసి ఖచ్చితంగా పరిశీలించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఆసుపత్రులు లేదా వైద్య సదుపాయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ కేంద్రాలు, లాబ్స్ ఉంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి డామధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా కిరణ్, మారి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించాలి



**హైదరాబాద్ నవంబర్17( సమయం న్యూస్):** ఎండోమెంటు, జిల్లా ఉన్నతాధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాలు. డిసెంబర్ 14 ఉదయం 10.45 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణం, 18 జనవరి 2026 నుండి 10 (ఆది)వారాలపాటు, 16 మార్చి 2025 వరకు జాతర నిర్వహణకు నిర్ణయం. భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రి సురేఖ దిశానిర్దేశం. దేవాదాయ శాఖ, ఇతర నిధులతో ఆలయ ప్రగతికి చేపడుతున్న పనులపై మంత్రి సురేఖ ఆరా. సచివాలయంలోని దేవాదాయ మంత్రి శాఖ ఛాంబర్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సిద్దిపేట జిల్లా అధికారులతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్. రివ్యూ సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ, శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్



## ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర

ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ (%==%) ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు. హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది. ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్?లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

## మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలి

### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా



సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. స్పిన్ పిచ్‌లను పక్కనపెట్టి సమతూకమైన వికెట్లపై ఆడాలని తెలిపాడు. స్పిన్నర్లతో కలిసి షమీ జట్టుకు విజయాలు అందిస్తాడని చెప్పాడు.రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌కు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌ను గంభీర్ తయారు చేయించగా భారత బ్యాటర్లు తడబడ్డారు. గింగిరాలు తిరిగిన బంతిని ఆడలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు.తాజాగా ఈ పరాజయం స్పందించిన గంగూలీ.. టీమిండియా తమ ప్రణాళికలను మార్చుకోవాలని సూచించాడు. 'గౌతమ్ గంభీర్ అంటే నాకు చాలా ఇష్టం. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2007 టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా అతను ఇంకొన్నాళ్లు కొనసాగుతాడు. అయితే గంభీర్ టెస్ట్ మ్యాచ్‌ల కోసం మంచి పిచ్‌లు ఎంచుకోవాలి. టెస్ట్ జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలి. భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలపై గంభీర్ నమ్మకం ఉంచాలి. స్పిన్నర్లు, పేసర్లు కలిసి మ్యాచ్‌లు గెలిపిస్తారు. సమతూకమైన వికెట్లపై ఆడాలి. గంభీర్ ఈ విధంగా ఆలోచిస్తాడని ఆశిస్తున్నా. భారత బ్యాటర్లు 350-400 పరుగులు చేయకపోతే మ్యాచ్‌లు గెలవలేరు. ఇంగ్లండ్ పర్యటనలో భారత బ్యాటర్లు రాణించడంతోనే రెండు మ్యాచ్ గెలిచారు. గంభీర్ మంచి పిచ్‌లను ఎంచుకొని ఆటగాళ్లపై నమ్మకం ఉంచాలి. అంతేకాకుండా టెస్ట్‌లను ఐదు రోజుల్లో గెలవాలి కానీ మూడు రోజుల్లో కాదు'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. 2023లో ఆఖరి మ్యాచ్ ఆడిన మహమ్మద్ షమీ.. ఫిట్‌నెస్ సమస్యలతో జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించినా ఇంగ్లండ్ పర్యటనతో పాటు వెస్టిండీస్, సౌతాఫ్రికాతో టెస్ట్‌ల సిరీస్‌లకు షమీని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతోనే షమీని పరిగణలోకి తీసుకోలేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కానీ షమీ రంజీ ట్రోఫీలో 4 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టాడు.

# గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి.టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.

## మైఖేల్ వాన్ నోటి దురుసు



భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురువుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖేల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండియా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు.మ-రోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

## హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?



భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది.జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

## స్పిన్నర్ అమిత్ శుక్లా విధ్వంసం

రంజీ ట్రోఫీలో హర్యానా జట్టు అమిత్ శుక్లా అనే డేంజరస్ ప్లేయ-ర్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. అవును, ఈ ఎడమచేతి వాటం బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మొత్తం హర్యానా జట్టు 111 పరుగులకే ఆలౌట్ అయింది. అమిత్ శుక్లా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 27 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆటగాడు తన ఐదు వికెట్లను కేవలం ఐదు ఓవర్లలోనే పడగొట్టాడు. ఈ ఐదు ఓవర్లలో అతను ఒక్క పరుగు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. అమిత్ శుక్లా ఈ డేంజరస్ బౌలింగ్ కారణంగా, సర్వీసెస్ హర్యానాపై 94 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. జట్టు కేవలం 205 పరుగులకే పరిమితమైంది.అమిత్ శుక్లా రెండో బంతి నుంచే హర్యానాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. మొదట ఓపెనర్ యువరాజ్ సింగ్‌ను 1 పరుగుకే అవుట్ చేశాడు. ఆ తర్వాత మయాంక్ శాండిల్య, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్‌లను అవుట్ చేశాడు. అమిత్ శుక్లా తన మొదటి 5 మెయిడెన్ ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత శుక్లా తన ఐదు వికెట్ల పరుగును పూర్తి చేసిన తర్వాత మరో మూడు వికెట్లు పడగొట్టాడు, కపిల్ హుడా, పార్థ్ శివ్, అన్షుల్ కాంబోజ్‌లను అవుట్ చేసి హర్యానాను 111 పరుగులకే ఆలౌట్ చేశాడు. అమిత్ శుక్లా 14 సంవత్సరాలు క్రికెట్ బంతిని ముట్టుకోలేదు. ఆ తర్వాత, అతను లక్నోలోని ఇండియన్ ఆర్మీ మైదానంలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. అమిత్ శుక్లా తండ్రి, స్వయంగా ఆర్మీ సైనికుడు, తన కొడుకు క్రికెటర్ కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. అమిత్ శుక్లాకు 18 సంవత్సరాల వయసులో, అతనికి మోడలింగ్ ఆఫర్ వచ్చింది. కానీ అతను క్రికెట్‌ను ఎంచుకున్నాడు. అమిత్ శుక్లా కెరీర్ గురించి చెప్పాలంటే, అతని వయసు కేవలం 22 సంవత్సరాలు. 7 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 32 వికెట్లు పడగొట్టాడు. అతను 6 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసుకున్నాడు. ఇంకా, అతను బ్యాటింగ్ కూడా చేయగలడు. అమిత్ శుక్లా ఇదే ప్రదర్శన కొనసాగిస్తే, అతను ఐపీఎల్‌లో కూడా తన ప్రదర్శనను చూసే అవకాశం త్వరలోనే రావొచ్చని తెలుస్తోంది.



# శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున.ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్లు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

## ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం



ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.



# తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

## సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసరఇనీనిని।ఇబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్ధార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.



# వచ్చే ఏడాది పెళ్ళి పీటలు ఎక్కబోతున్నా


## తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.

# పుష్పను పోలిన మలయాళీ మూవీ విలాయత్ బుద్ధ

## సంబంధం లేదన్న పృథ్వీరజ్ సుకుమారన్

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# జిల్లాకు జాతీయ స్థాయిలో 3వ కేటగిరి నందు 3వ స్థానం

**2024-25 ఆర్థిక సంవత్సరం జలశక్తి ,జల అభియాన్ 1.0 కార్యక్రమం అమలులో మహబూబ్ నగర్ జిల్లాకు జాతీయ స్థాయిలో 3వ కేటగిరి నందు 3వ స్థానం**

**ఈ నెల 18 న డిల్లీ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకో నున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు**



**మహబూబ్ నగర్ నవంబర్17( సమయం న్యూస్) :** 2024–25 ఆర్థిక సంవత్సరం జలశక్తి ,జల అభియాన్ 1.0 కార్యక్రమం అమలులో మహబూబ్ నగర్ జిల్లా జాతీయ స్థాయిలో 3 వ కేటగిరి నందు 3వ స్థానం లో నిలిచింది.ఈ నెల 18 న డిల్లీ లో, విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,జల శక్తి జల అభియాన్ కేంద్ర మంత్రి పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు అవార్డ్ స్వీకరించనున్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ.జి.ఎస్ లోఇంకుడు గుంతలు, పర్కులేషన్ ట్యాంకులు, చెక్ డ్యాంలు, నీటి సంరక్షణ పనులు, ఫారం పాండ్స్ మొదలగు నీటి సంరక్షణ పనులు చేపట్టినందుకుగానుజిల్లాకు ఈ అవార్డు లభించింది.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**కొత్తగూడెం నవంబర్17( సమయం న్యూస్) :**పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ జడ్జ్,అదనపు ఇంచార్జి) ఎస్. సరిత మంగళవారం తీర్పును వెల్లడించారు.చంద్రుగొండ మండలం,తిప్పనపల్లి గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన సయ్యద్ లాలూఏ లాల్ మియాపై 06.08.2023 తేదీన అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన ఫిర్యాదు అందుకున్న చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు.అప్పుడు స్టేషన్ హౌస్ అధికారిగా ఉన్న ఎం.రవి కేసు నమోదు చేశారు.విచారాణాధికారిగా వ్యవహరించిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి షేక్ అబ్దుల్ రెహమాన్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ ను దాఖలు చేశారు.కోర్టులో 14 మంది సాక్షులను విచారించిన పిదప సయ్యద్ లాలు ఏ లాల్ మియా పై నేరం రుజువు కాగా జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించారు.జరిమానా చెల్లించని యెడల ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు.ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి,కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య ,లైజన్ అధికారి ఎస్.వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి.లక్ష్మణ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# నిర్మల్ పట్టణంలో ఘనంగా యూనిటీ మార్చ్.

**పాల్గొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**




**నిర్మల్ నవంబర్17( సమయం న్యూస్) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో సోమవారం సాయంత్రం యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు.

ముందుగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గమధ్యంలోని వివేక్ చౌక్ లో గల స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహికంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని మొత్తం ఏకం చేశారని వివరించారు. నిజాం రాజ్యాన్ని కూడా హైదరాబాదులో స్వతంత్ర భారతదేశంలో వీలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం తర్వాత కూడా నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో కలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరువ మరువలేని తెలియజేశారు. దేశ ఐక్యత కోసం ప్రతిక్షణం పరితపించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత సమగ్రత కొరకు పాటుపడాలని చెప్పారు. స్వాతంత్రం అనంతరం తన చాతుర్యంతో రాజ్యాలన్నింటినీ ఏకం చేసి, దృఢమైన భారతదేశాన్ని రూపొందించాలని అన్నారు. అంతకుముందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్రం తొలినాళ్లలో అనేక స్వతంత్ర రాజ్యాలను ఏకం చేసి సంపూర్ణ భారతదేశాన్ని స్థాపన చేశారని కొనియాడారు. భారత తొలి ఉప ప్రధానిగా, తొలి కేంద్ర హెూం శాఖ మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారని వివరించారు. దాదాపు 600 వరకు చిన్న, పెద్ద స్వతంత్ర రాజ్యాలను భారతదేశంలో వీలీనం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా యూత్ ఆఫీసర్ శైలి బెల్లాల్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పంపిణీ లలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్

**ధరూర్ నవంబర్17( సమయం న్యూస్). :** ధారూర్ మండలంలోని తరిగొప్పుల, నాగారం, రాజాపూర్, ధారూర్, గట్టేపల్లి, గడ్డమీది గంగారాం, అవుసు పల్లి, అల్లిపూర్ గ్రామాలలో రూ.5.42 కోట్లతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల పంపిణీ లలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, అధికారులు.

స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు పాల్గొన్న కార్యక్రమాలు..

తరిగొప్పుల గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించిన సిసి డ్రైన్, రూ. 5 లక్షల సిసి రోడ్డు ప్రారంభోత్సవం మరియు ప్రభుత్వ పాఠశాలలో కమ్యునిటీ వాటర్ ప్లాంట్, చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం, అలాగే పల్లే దవాఖాన పరిశీలన.

రాజాపూర్ గ్రామంలో రూ. 91 లక్షల మొమిన్ ఖుర్ధు నుండి రాజాపూర్ రోడ్డు ప్రారంభోత్సవం.

ధారూర్ లో రూ. 8 లక్షలతో నిర్మించే అంగన్వాడీ భవనానికి శంఖుస్థాపన.

గట్టేపల్లి లో రూ. 25 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం.

గడ్డమీది గంగారాం గ్రామంలో రూ. 2.82 కోట్లతో కుక్కింద రోడ్డు నుండి కోట్ పల్లి రోడ్డు వరకు రోడ్డు ప్రారంభోత్సవం.

అవుసు పల్లి గ్రామంలో రూ. 11 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవం మరియు రెండు ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవం.

అల్లిపూర్ గ్రామంలో రూ.1.10 కోట్లతో %ూాఔణ% రోడ్డు నుండి అల్లిపూర్ వరకు %దీు% రోడ్డు ప్రారంభోత్సవం.

ధారూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

నాగారం, హరిదాస్ పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం.

ధారూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, %జవీ=ఖీ% చెక్కులను మరియు మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ళను పంపిణీ చేశారు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మన జిల్లా నుంచే ఉండడం, నేను స్పీకర్ హెూదాలో ఉండడంతో నిధులు ఎక్కువగానే వస్తున్నాయి.నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు వేయించిన రోడ్లు గత ప్రభుత్వం పదేళ్ళలో పట్టించుకోలేదు. ఇప్పుడు మళ్ళీ



నేనే 600 కోట్లతో కొత్త రోడ్లు వేయిస్తున్నాను.కోట్ పల్లి రిజర్వాయర్ ఆధునీకరణకు 90 కోట్లు మంజూరు చేయించాను, టెండర్ పూర్తయింది, పనులు జరుగుతున్నాయి.అదేవిధంగా మన నియోజకవర్గంలోని అన్ని చెరువుల మరమ్మతులకు, ఆధునీకరణకు నిధులు వస్తాయి. ఖచ్చితంగా రాబోయే రోజులలో అన్ని చెరువులను బాగు చేయిస్తాను.ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడంతో పత్తి తడిచింది. పత్తిలో తేమ 16 శాతం వరకు ఉన్నా %జజ×% కొనుగోలు చేయాలని లెటర్ రాశాను. రైతుల ఇబ్బందులు పడొద్దని నా తాపత్రయం.మన ప్రాంతంలోని పిల్లలకు ఉద్యోగాల కోసం గత ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. నేను వచ్చాక మోమిన్ పేట్ మండలం ఎన్కతల లో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి పనులు ప్రారంభించాం.

అనంతగిరి గుట్టను టూరిజం గా అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుంది. రెండు మూడు వేల మందికి ఉద్యోగాలు, స్థానికులకు అంటే మన ధారూర్ వాళ్ళకు హెూటల్స్, చిన్న చిన్న షాపులతో ఉపాధి కలుగుతుంది.ఏడాది కింద మన ధారూర్ మండలంలో సిసి రోడ్లకు 7 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించాను, నిర్మాణం పూర్తయింది, ఈరోజు ప్రారంభించాం.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం వచ్చాక గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం.మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నాం.కొత్త రేషన్ కార్డులు ఇస్తూ, దేశంలోనే మొదటి సారి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.

రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అయ్యింది, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారు.మహిళ సంఘాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇస్తున్నారు.పదేళ్ళలో డబుల్ బెడ్ రూం ఇల్లులు రాలేదు, కానీ ఇప్పుడు మన ప్రభుత్వంలో రెండేళ్లు కాకముందే ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలు జరుగుతున్నాయి.హాస్టల్ లలో చదువు కునే మీ పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు డబుల్ పెంచారు, మంచి భోజనానికి డైట్ చార్జీలు 40 శాతం పెంచారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క శాతం కూడా పెంచలేదు. .%ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ జరిగింది, %దీజ% రిజర్వేషన్లు 42 శాతానికి పెంచారు.మన పిల్లలకు 60,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి.వీటికు మేలు ఎవరు చేశారు, మీరు ఆలోచన చేయండి.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిండు, కానీ ఏం పని చేయ లేదు. బంగారు తెలంగాణ అని అప్పులపాలు చేసి పోయిండు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు కాబట్టి కొత్తగా అప్పులు చేయకుండా గత ముఖ్యమంత్రి చేసిన అప్పులకు అసలు, మిత్తి చెల్లిస్తూ ఇవన్నీ అమలు చేస్తున్నాడు.మీకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి అన్ని విధాలుగా కష్టపడుతున్నాం. మీరు అర్థం చేసుకోవాలి, రాష్ట్రం మొత్తానికి తులం బంగారం ఇయ్యడానికి, మీ పెన్షన్ నాలుగు వేలకు పెంచడానికి నెలకు వెయ్యి కోట్లు సరిపోతాయి.కానీ గత ప్రభుత్వం చేసిన అప్పుకు నెలకు ఇప్పుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చెల్లిస్తున్న మిత్తి అక్షరాల ఆరు వేల 500 కోట్లు. అయినా మీరు బాధపడొద్దు, కొంచెం చెయ్యి తిప్పుకున్నాక మీకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం.నన్ను గెలిపించిన మీ రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తాను.

**జిల్లాలో ఈ నెల 20 న అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా**

# "లిసెన్ టు చిల్డ్రన్"కార్యక్రమం నిర్వహణ

**మహబూబ్ నగర్ నవంబర్ 17( సమయం న్యూస్) :** జిల్లాలో ఈ నెల 20 న అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో లిసెన్ టు చిల్డ్రన్ పై ఆయన వివరించారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూబాలలకు హక్కులు ఉంటాయని,బాలలు నుండి వినడం ద్వారా వారి అభిప్రాయాలను, ఎదురయ్యే సమస్యలను గుర్తించి క్రోడీకరించి, విశ్లేషణ చేసి మహిళా,శిశు,సంక్షేమ శాఖ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ ,విద్యా శాఖ,పంచాయతీ ,ఇతర శాఖల సమన్వయంతో వాటిని పరిష్కరించి బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు

జిల్లాలో 17 మండలాల్లో,మూడు మున్సిపాలిటీల్లో 22 చోట్ల ఈ నెల 20 న లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం ను నిర్వహించుటకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ,పంచాయతీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు..

ఇందులో భాగంగా ప్రతి మండలం,మున్సిపాలిటీలలో నగర పాలక సంస్థ 3 చోట్ల ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.60 మంది పిల్లలను వయస్సు ఆధారంగా 12 నుండి 15 సంవత్సరం మధ్య వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్,16 నుండి 18 సంవత్సరం వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్ మొత్తం 4 గ్రూపు లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రూప్ కు టీచర్ లు ముగ్గురు సంధాన కర్తలుగా వ్యవహరిస్తారని,పంచాయతీ కార్యదర్శులు,మహిళా శిశు సంక్షేమ శాఖ




అధికారులూ,మండలం లోని అధికారులు,ఇతర శాఖలు కూడా పాల్గొంటారని తెలిపారు.గ్రూపులో బడి లో లేని పిల్లలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లలు,అనాథలు,వలస పిల్లలు అన్ని రకాల పిల్లలతో ఏర్పాటు చేయాలని సూచించారు.సంధాన కర్తలు వారికి స్నేహ పూర్వకంగా కార్యక్రమం ఉద్దేశం వివరించి వారికి ప్రశ్నల రూపంలో ఇచ్చి వారి నుండి అభిప్రాయాలు,సూచనలు,సమస్యలు వినాలని తెలిపారు.ఇందులో మహిళా శిశు ,సంక్షేమ,శాఖ,విద్యా శాఖ,పంచాయతీ శాఖలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం కాదని, దృక్పథం అని అన్నారుపిల్లలు కూడా వ్యక్తులేనని,వారి అభిప్రాయాలు స్వీకరించే ప్రక్రియ, పిల్లలు ఇచ్చే సమాచారం అమూల్యమైనది అన్నారు.పిల్లలు చెపితే వింటున్నాం వారి అనుభవాలు, సంధానకర్తల తోపంచుకుంటారు.కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, మహిళా,శిశు సంక్షేమ శాఖ,పంచాయతీ, విద్యా శాఖ ల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు మున్సిపల్ కార్యాలయం,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో సజెషన్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 20 న సజెషన్ బాక్స్లి లలో సలహాలు,సూచనలు,సమస్యలను పిల్లలు అందించవచ్చని తెలిపారు.అదే విధంగా హెల్ప్ లైన్,వాట్సప్ నంబర్ 9154784095 కూడా తమ సలహాలు,సూచనలు,సమస్యలువివరించవచ్చని తెలిపారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,జడ్ .పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు'

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం

- **తొర్రూర్ లో తొలి రోజున 59 ప్లాట్ల విక్రయాల**
- **ద్వారా రూ. 46 కోట్ల ఆదాయం .**
- **మంగళవారం మరో 104 ప్లాట్లకు బహిరంగ వేలం**

**హైదరాబాద్, నవంబర్ 17( సమయం న్యూస్). :** రాజీ వ్ స్వగృహ కార్పొరేషన్ అధ్వర్యంలోని ఓపెన్ ప్లాట్ల విక్రయాలకు మరోసారి మంచి స్పందన వచ్చింది. నగర శివారు ఒ ఆర్ ఆర్ కు సమీపంలో ని తొర్రూర్, కుర్మల్ గూడ, బహదూర్ పల్లి, ప్రాంతాలో ని 163 ప్లాట్ల కు బహిరంగ వేలం నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ బహిరంగ వేలంలో తొలి రోజున తొర్రూర్ లోని 59 ప్లాట్లకు వేలం నిర్వహించారు. ఈ విక్రయాల్లో అత్యధికంగా చదరపు గజానికి రూ. 39 వేల ధర పలికింది. మొత్తం మీద ఈ ప్రాంతంలో చదరపు గజానికి సగటున రూ. 28,700 ధర పలికింది. ఇక్కడి భూములకు కనీస ధర రూ. 25 వేలు గా నిర్ధారించి వేలం నిర్వహించారు.సోమవారం నాటి విక్రయాల ద్వారా మొత్తం రూ. 46 కోట్ల మేర ఆదాయం వచ్చిందని స్వగృహ కార్పొరేషన్ ఎం. డి. శ్రీ వి. పి. గౌతమ్ తెలిపారు. ఈ వేలం పాటలో 110మంది బిడ్డర్లు పాల్గొన్నారన్నారు.

తొర్రూర్ ప్రాంతం లోని మిగిలిన 65 ప్లాట్లకు, కుర్మల్ గూడ లోని 25 ప్లాట్లు, బహదూర్ పల్లి లోని 13 ప్లాట్లకు మంగళవారం నాడు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.